సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

90324 97123

నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

సింగిల్ మేజర్ సబ్జెక్టులపై శిక్షణ ప్రారంభం



మాట్లాడుతున్న కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ లక్ష్మి

దాబాగార్డెన్స్: విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం సింగిల్ మేజర్ సబ్జెక్టులపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు నోడల్ రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో జువాలజీ, బయో టెక్నాలజీ, బయో కెమిస్ట్రీ సబ్జెక్టులకు సంబంధించి జిల్లాలోని అధ్యాపకులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మి మాట్లాడుతూ అధ్యాపకులు నూతన విద్యా విధానం, పరిశోధనలకు సంబంధించిన నూతన పోకడలు తెలుసుకుని వినూత్న బోధన అందించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌సీ కో ఆర్డినేటర్ డాక్టర్ శిరీష, డాక్టర్ ఎస్.లావణ్య, రీసోర్స్ పర్సన్స్ డాక్టర్ టి.శామ్యూల్ డేవిడ్‌రాజ్, డాక్టర్ కె.రేఖ, జీకేసీ మెంటార్ డి.ప్రజ్ఞ పాల్గొన్నారు.

ఆలయంలో కుళాయి ప్రారంభం



కుళాయి ప్రారంభిస్తున్న కార్పొరేటర్ తోట పద్మావతి, వాసుపల్లి సూర్య, తదితరులు

అల్లిపురం: జీవీఎంసీ 34వ వార్డు అచ్చియ్యమ్మపేట బౌడరా రోడ్డులోని అభయహస్తాంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిని కార్పొరేటర్ తోట పద్మావతి, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమారుడు సూర్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు సీనియర్ నాయకులు లింగం శ్రీనివాస్, దూడ అప్పారావు, వాసుపల్లి నారాయణ, మౌనీ, వాసుపల్లి మసేను, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.


ప్రతిభావంతులకు రూ.లక్ష సాయం



ప్రిన్సిపాల్‌కు చెక్కు అందజేస్తున్న సీతారాం పాత్రుడు, సరస్వతి దంపతులు

దాబాగార్డెన్స్ : అరవై ఏళ్ల కిందట ఏవీఎన్ కళాశాలలో పీయూసీ చదువుకున్న సీతారాం పాత్రుడు ఆ కళాశాలకు మంగళవారం ఆర్థిక సాయం అందించారు. విద్యాభ్యాసం తర్వాత పాత్రుడు ఆంధ్ర విశ్వకళా పరిషత్‌లో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్‌గా, అమెరికాలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్‌గా పనిచేశారు. ప్రస్తుతం బెంగళూరులో స్థిరపడ్డారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో చదువుకున్న కళాశాలను మరచిపోలేదు. తనను ఉన్నత స్థితికి తీసుకెళ్లిన కళాశాలకు సాయపడాలనుకున్నారు. ఆ సాయం ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం అందించాలన్న తపనతో రూ.లక్ష విరాళాన్ని భార్య సరస్వతితో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ మొజ్జాడ సింహాద్రినాయుడుకు మంగళవారం అందజేశారు.

పౌష్టికాహార వారోత్సవాలు ప్రారంభం



అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ ఇందిర

జగదాంబ: జీవీఎంసీ 39వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం పౌష్టికాహార వారోత్సవాలను సూపర్‌వైజర్ ఇందిర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణుల్లో రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలకు బాలామృతం కిట్లు అందజేశారు.



లక్ష్మీటాకీస్ వద్ద కేక్ కట్ చేస్తున్న కొల్లి సింహాచలం, తదితరులు



కార్యక్రమంలో కర్రి నీలకంఠం, తదితరులు

మళ్లీ జగనే ముఖ్యమంత్రి



బైక్ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, నాయకులు



39వ వార్డులో చీరలు పంపిణీ చేస్తున్న ముజీబ్‌ఖాన్, కదిరి అప్పారావు

- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి
- ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

దాబాగార్డెన్స్ : వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఆ పార్టీ జెండా ఆవిష్కరించారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారన్నారు. ముఖ్యమంత్రి కాగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, నవరత్నాలతో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారు. ఈ సందర్భంగా జై జగన్ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాలు చూస్తుంటే మరో 30 ఏళ్లు ఆయనే ముఖ్యమంత్రిగా గెలవడం ఖాయమన్నారు. పేదల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. గత ఐదేళ్లలో 99 శాతం హామీలు అమలు చేసి దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే ఏర్పడుతుందన్నారు.

➡ వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎండీ ముజీబ్‌ఖాన్ నేతృత్వంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 39వ వార్డు సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కదిరి అప్పారావు కేక్ కట్ చేశారు. మత్స్యకార మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమల్, ఆర్.సత్య, రమణ, దూడ తాతారావు, ఇబ్రహీం, రవి, అమీర్, రత్నం, ముసలయ్య పాల్గొన్నారు.

➡ జీవీఎంసీ 39వ వార్డులో లక్ష్మీటాకీస్ జంక్షన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కనకమహాలక్ష్మి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం నేతృత్వంలో పలువురు నాయకులు కేక్ కట్ చేశారు. పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు.

అల్లిపురం: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం 33వ వార్డులో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు కర్రి నీలకంఠం ఆధ్వర్యంలో బంగారుమెట్ట సచివాలయం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. బొడ్డేటి ప్రసాద్, కొడమంచిలి శ్రీను, పాల శ్రీహరిరెడ్డి, పిల్లి శివ, కణితి బ్రహ్మం, కొల్లి సత్యవతి, చిన్నమ్ములు, మానస, అయ్యప్పరెడ్డి, గుణవతి పాల్గొన్నారు.

జగదాంబ: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ 35వ వార్డు అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ జెండా ఎగురవేశారు. మంగళవారం పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ జంక్షన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల మన్ననలు పొందిన పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. కార్యక్రమంలో పార్టీ సిటీ సెక్రటరీ ఆదివిష్ణు, సీనియర్ నాయకులు సుబ్రమణ్యం, వెంకటవిజయ్, రంగాల రవి కుమార్, కె.గంగాధర్, వినోద్, రాంబాబు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

సీతమ్మధార : వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ 27వ వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొన్నారు. తెలుగు తల్లి ఫ్లైఓవర్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వాసుపల్లి ఫ్లెక్సీలకు పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం గణేష్‌కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో గెలిచేది వైఎస్సార్ సీపీ మాత్రమేనన్నారు. గతంలో మభ్యపెట్టి మోసం చేసిన టీడీపీ, జనసేన, బీజేపీలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. పేద ప్రజల సంక్షేమానికి సీఎం అందిస్తున్న సాయం ఎనలేనిదని కొనియాడారు.

ప్రజా సేవలోనే సంతృప్తి



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గణేష్‌కుమార్

సీతమ్మధార : ప్రజా సేవే తనకి ఎంతో సంతృప్తినిస్తోందని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 27వ వార్డులో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటిపై అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మరికొన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతో మంది నిరుపేదలు దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నందున సొంత డబ్బులు రూ.2 లక్షల ఆర్థిక సాయం చేసి భరోసాగా నిలిచినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచిన ముఖ్యమంత్రి జగన్ పేదల ఆరోగ్యానికి భరోసాగా నిలిచారన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందని వారు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్య, వైద్య రంగాలకు సీఎం జగన్ అధిక ప్రాధాన్యమిచ్చారన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు సహకరించండి



ర్యాలీలో అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి, తదితరులు

అల్లిపురం: ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు చెత్తబుట్టల విధానం పాటించి వార్డులో స్వచ్ఛతకు సహకరించాలని 33వ వార్డు కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి కోరారు. వార్డులో మంగళవారం ఆమె అధికారులతో కలిసి మూడు చెత్తబుట్టలపై జరిగిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రతలో విశాఖను ప్రథమ స్థానంలో నిలపడానికి ప్రజలు సహకరించాలని కోరారు. తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తలను విడివిడిగా జీవీఎంసీ పంపిణీ చేసిన డస్ట్‌బిన్‌లలో నిల్వ చేసి, వాటిని పారిశుధ్య సిబ్బందికి మాత్రమే అందజేయాలని సూచించారు. వెంకటేశ్వరమెట్ట ప్రాంతంలో ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో పాల శ్రీహరిరెడ్డి, కాంతి అయ్యగారు, 33వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్.శివప్రభాకర్, శానిటేషన్ సెక్రటరీలు రాము, రాజు, దివ్యశ్రీ, జయలక్ష్మి, షబీనా బేగం, నవ్యా పాల్గొన్నారు.

బాధితులకు రూ.50 వేల సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న వాసుపల్లి సూర్య

మహారాణిపేట: అనారోగ్యంతో మంచాన పడిన బాధితుల కుటుంబాలను వారంలో మూడు రోజులు ఇంటికి వెళ్లి పరామర్శిస్తూ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. రోజుకు 10 నుంచి 12 మంది రోగులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తూ అండగా నిలుస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే అందుబాటులో లేని సమయాల్లో సాయం ఆగకూడదని వాసుపల్లి కుమారుడు సూర్యతో ఆర్థిక సహాయం పంపించి ఓదార్పు అందిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం పది మందికి వాసుపల్లి సూర్య ఆర్థిక సాయం అందించి పరామర్శించారు. వాడబలిజ కమ్యూనిటీ హాలు విస్తరణ కోసం రూ.10 వేలు సాయం అందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ సీఎల్‌సీ అధికారులకు సత్కారం



సీఎల్‌సీ అధికారులను సత్కరిస్తున్న నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ సెల్ (సీఎల్‌సీ) అధికారులను విశాఖ ఉక్కు శ్రామిక సంఘం నాయకులు సత్కరించారు. ఇంజినీరింగ్ షాప్స్ అండ్ ఫౌండ్రీ (ఈఎస్ఎఫ్) విభాగంలో కాంట్రాక్ట్ చేస్తున్న జె.ఆర్.కన్‌స్ట్రక్షన్ యజమాని మరణించడంతో ఆ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు రెండున్నరేళ్ల పాటు ఫుల్ అండ్ ఫైనల్ బెనిఫిట్స్ నిలిచిపోయాయి. కార్మికులకు రావాల్సిన ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్‌మెంట్ కోసం సీఎల్‌సీ డీజీఎం ఖర్, ఈఎస్ఎఫ్ డీజీఎం కె.శ్రీనివాసరావు, హెచ్‌ఆర్ డీజీఎం అరుణ, సీఎల్‌సీ సిబ్బంది సూర్యనారాయణ శ్రమించి ఉక్కు యాజమాన్యమే ఇచ్చేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఖర్, సూర్యనారాయణతో పాటు సీఎల్‌సీ సిబ్బందికి మంగళవారం వారు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొడ్డు పైడిరాజు, కరణం సత్యారావు, ఎం.కోటేశ్వర రెడ్డి, బొడ్డు రమణ, పి.పెంటారావు, కె.వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్లకోమా వ్యాధిపై అవగాహన అవసరం

సింహాచలం: గ్లకోమా అనేది నిశ్శబ్దంగా కంటి చూపును అపహరించే ప్రమాదకర వ్యాధి అని, ఈవ్యాధిపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ రవీంద్ర తెలిపారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రిలో మంగళవారం నుంచి ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆస్పత్రి నుంచి వేపగుంట వరకు పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూ గ్లకోమా వ్యాధి నివారణకు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వైద్యులు డాక్టర్ లక్ష్మి, డాక్టర్ మంజువల్లి, డాక్టర్ కవితాదేవి పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



అష్టదళ పద్మారాధనలో సిరులతల్లి

దాబాగార్డెన్స్: బురుజుపేటలో కొలువుదీరిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి.శ్రీనివాసులరెడ్డి, ఏఈవో కె.తిరుమలేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

16న సహస్ర తులసి పూజ : కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఈ నెల 16న సహస్ర తులసి పూజ నిర్వహించనున్నామని ఆలయ ఈవో శ్రీనివాసులరెడ్డి తెలిపారు. పూజా రుసుం రూ.1500 చెల్లించి దంపతులు ఈ పూజలో పాల్గొనవచ్చన్నారు.

సాగరతీరంలో గేమ్ ఛేంజర్

బీచ్‌రోడ్డు: మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న గేమ్ ఛేంజర్ సినిమా షూటింగ్ సాగరతీరంలో జరగనుంది. షూటింగ్ కోసం తీరంలో భారీ సెట్ వేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి.

కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్



ఆశీలమెట్ట వద్ద కవాతు చేస్తున్న సీఐఎస్ఎఫ్, పోలీసు బలగాలు

సీతమ్మధార : రాన్ను సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ద్వారకాజోన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసులు, కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఇందులో భాగంగా నగర పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ ఆదేశాల మేరకు ద్వారకాజోన్ ఏసీపీ రాంబాబు ఆధ్వర్యంలో సీఐ ఎస్.రమేష్ నేతృత్వంలో ఆశీలమెట్ట నుంచి సివిల్ పోలీసులు, సీఐఎస్ఎఫ్ బలగాలు సంయుక్తంగా కవాతు చేపట్టాయి. ఆశీలమెట్ట, ద్వారకానగర్, అశోక్‌నగర్, రెల్లి వీధి, తదితర ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ నిమిత్తం సీఐఎస్ఎఫ్ బలగాలు నగరానికి చేరుకున్నాయన్నారు. సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఫోర్త్ టౌన్ సీఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డు కూడా కేంద్రబలగాలు, పోలీసులు కవాతు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో సీఐ.ఎస్.రమేష్, ఎస్ఐ.శ్రీను, సీఐఎస్ఎఫ్ అధికారులు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

కట్టుదిట్టమైన భద్రతతో ప్రమాదాల నివారణ

అగనంపూడి: పరిశ్రమల యాజమాన్యాలు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రమాదాల నివారణకు అవకాశం ఉంటుందని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి.సురేష్ అన్నారు. జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా దువ్వాడ వీఎస్ఈజెడ్ ఆవరణలోని సినర్జీస్ కంపెనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల పెద్ద ప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భాలే ఎక్కువగా ఉంటాయని, నిర్లక్ష్యం వహిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. భద్రత విషయంలో యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం కార్మికులు భద్రతా ప్రమాణం చేశారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.సుధాకర్, సినర్జీస్ జీఎం రమేష్‌బాబు పాల్గొన్నారు.

పండగలా ఇళ్ల పట్టాల పంపిణీ



లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్


- పేదలంటే జగనన్నకు ప్రాణం
- ఫోన్ చేస్తే మీ ఇంటి బిడ్డగా అండగా ఉంటా..
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



లబ్ధిదారులనుద్దేశించి మాట్లాడుతున్న వాసుపల్లి

దాబాగార్డెన్స్: విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం మంగళవారం పండగలా సాగింది. టర్నర్ చౌల్ట్రీ వేదికగా నవరత్నాలు.. పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు సెంటు స్థలం ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు. అనంతరం వాసుపల్లి మాట్లాడుతూ పేదల కళ్లల్లో నిజమైన ఆనందాన్ని నింపుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు 98 శాతం అమలు చేసిన ఏకైక ప్రభుత్వం జగనన్న సర్కారు అని గుర్తు చేశారు. విద్య, వైద్యానికి పెద్ద పీట వేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్‌దేనన్నారు. నియోజకవర్గం పరిధిలో ఉన్న 13 వార్డుల్లో మొత్తం 15,866 మందికి వైఎస్సార్ హౌసింగ్ పట్టాలు మంజూరు కాగా.. 8,914 మంది లబ్ధిదారులకు కన్వీన్స్ డీడ్స్ పంపిణీ చేశారు. మిగతా లబ్ధిదారులకు త్వరలోనే పంపిణీ చేస్తామని వాసుపల్లి తెలిపారు. 5,500 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందజేశామన్నారు. ప్రజా దర్బార్ ద్వారా స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా వెంటనే ఫోన్ చేస్తే మీ ఇంటి బిడ్డగా అండగా నిలబడతానని వాసుపల్లి గణేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, స్టేట్ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, పలు ఆలయాల ధర్మకర్తల మండలి సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

వైభవంగా పోలమాంబ జాతర



ప్రత్యేక అలంకరణలో పోలమాంబ

దాబాగార్డెన్స్: పాత నగరం మంథావారివీధి(రజకవీధి)లో కొలువుదీరిన పోలమాంబ జాతర(33వ పరస) మంగళవారం వైభవంగా జరిగింది. ఉదయం 7 గంటలకు కుంకుమ పూజలు, పుష్పాలంకరణ చేశారు. సాయంత్రం అగ్నిగుండం ప్రవేశం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పులివేశాలు, తప్పెటగుళ్లు, తాడేపల్లిగూడెంకు చెందిన కాళికాశక్తి ట్రూప్ కార్యక్రమాలతో పాటు రోషన్‌లాల్ ఆర్కెస్ట్రా ప్రదర్శనలు అలరించాయి. మంథావారి వీధి, సాలిపేట, కొత్తసాలిపేట, కుమ్మరవీధి, వార్డు భాయ్ లేన్, పూర్ణామార్కెట్, రంగిరీజువీధి, పూల సందు, వెలంపేట, స్ప్రింగ్‌రోడ్డు తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు ప్రముఖులు సైతం పోలమాంబను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 17న మధ్యాహ్నం ఆలయ ప్రాంగణం వద్ద పెద్ద ఎత్తున అన్నసమారాధన నిర్వహించనున్నట్లు అమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు దమరసింగు కనకారావు, కార్యదర్శి గుడివాడ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ కరగాని శంకరరావు, ఉపాధ్యక్షులు బొండాడ లక్ష్మీప్రసాద్, కోట్ల సాయిబాబా, కోశాధికారి పండా సత్యనారాయణ, సన్నీ, డి.త్రినాథరావు, జి.రత్నం, బంకా వాసు, ప్రసాద్ తెలిపారు.

ఎన్నికల ప్రక్రియలో ఐటీ సభ్యుల పాత్ర కీలకం



శిక్షణలో సీ విజిల్ యాప్ కోసం వివరిస్తున్న ఎన్ఐసీ అధికారి

మహారాణిపేట: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో ఐటీ సభ్యుల పాత్ర చాలా కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ అన్నారు. ఐటీ అప్లికేషన్స్, యాప్స్ వినియోగం, తదితర అంశాలపై వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో వివిధ విభాగాల నుంచి ఎంపికైన ఐటీ టీం సభ్యులకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. జీవీఎంసీ ఏడీసీ కె.ఎస్.విశ్వనాథన్ తోపాటు పాల్గొన్న జేసీ పలు అంశాలపై మాట్లాడారు. ఐటీ టీం సభ్యులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఏం జరిగినా జిల్లా కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలన్నారు. ఎన్నికల నియమావళి దాటి ఎవరు ప్రవర్తించినా, ఉల్లంఘనలకు పాల్పడినా సీ విజిల్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో వచ్చిన ఫిర్యాదులు, ఇతర అంశాలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఐటీ అప్లికేషన్లు, సి.విజిల్ యాప్ వినియోగంపై ఎన్ఐసీ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డెమో ఇచ్చారు. ఆయా నియోజకవర్గాల ఏఆర్వోలు, ఏఈఆర్వోలు, ఐటీ బృంద సభ్యులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ భవనం ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

కూర్మన్నపాలెం: దివ్యాంగ చిన్నారులకు అవసరమైన వసతులు కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కలెక్టర్ ఎ.మల్లికార్జున కోరారు. అభయ ఫౌండేషన్–హైదరాబాద్, స్పందన చేయూత ఫౌండేషన్ సౌజన్యంతో వడ్లపూడి భవిత కేంద్రంలో అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన హైడ్రోథెరపీ, సౌండ్ థెరపీలతో కూడిన ఫిజియోథెరపీ నూతన భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిత కేంద్రాలకు విచ్చేస్తున్న చిన్నారులకు ఫిజియోథెరపీ కోసం ఏర్పాటు చేసిన భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. దివ్యాంగ చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భవిత కేంద్రాలకు ప్రభుత్వం భరోసా కల్పించనుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, సమగ్రశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, డైట్ ప్రిన్సిపాల్ మాణిక్యం, అభయ ఫౌండేషన్, స్పందన చేయూత ఫౌండేషన్ సభ్యులు ఇ.బుచ్చిబాబు, కె.రవి, సీతారామరాజు, అడ్వైజర్ ఎ.ఎస్.ఎస్.మూర్తి, సమగ్రశిక్ష అభియాన్ ఐఈ కన్సల్టెంట్ నరసింహం, జిల్లా ఐఈ కో–ఆర్డినేటర్ బి.గీత పాల్గొన్నారు.

పోర్టులో అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

జగదాంబ: పోర్టులోని వేదాంత కంపెనీ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అదే కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న పోతనపల్లి రాజేశ్వరరావు మంగళవారం మధ్యాహ్నం వీపీటీ సరిహద్దులోని ఔటర్ గోడ రైల్వే ట్రాక్ ఎదురుగా ఈ మృతదేహాన్ని గుర్తించారు. వెంటనే హార్బర్ పోలీసులు సమాచారమిచ్చారు. పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన వ్యక్తి వయసు 50 నుంచి 55 ఏళ్లు ఉంటుందని, మృతదేహం కుళ్లిపోయి ఉందన్నారు. నీలం రంగు షర్ట్, బ్రౌన్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడన్నారు. అతని ఆచూకీ తెలిసిన వారు 91548 79915లో సంప్రదించాలని కోరారు.